ఆకాశవాణి హైదరాబాద్ కేంద్రం

ప్రాంతీయ వార్తా విభాగం

జాతీయ వార్తలు

తేది:14.04.2026 సమయం: 07.05 గంటలు

ముఖ్యాంశాలు

1. ప్రధానమంత్రి నరేంద్రమోదీ ఈరోజు ఉత్తరాఖండ్, ఉత్తరప్రదేశ్ రాష్ట్రాల్లో పర్యటిస్తారు. డెహ్రాడూన్‌లో ఢిల్లీ-డెహ్రాడూన్ ఎకనామిక్ కారిడార్‌ను మోదీ ప్రారంభిస్తారు.

2. భారత రాజ్యాంగ రూపశిల్పి డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ 136వ జయంతి సందర్భంగా ఈరోజు దేశం ఆయనకు ఘనంగా నివాళులర్పిస్తోంది.

3. తెలంగాణ రాష్ట్రంలో పెట్రోల్, డీజిల్, ఎల్‌పీజీ నిల్వలు ప్రస్తుత డిమాండ్‌కు సరిపడా ఉన్నాయని, ఆందోళన చెందాల్సిన అవసరం లేదని ఆయిల్ మార్కెటింగ్ కంపెనీలు స్పష్టం చేశాయి.

4. ఐపీఎల్ క్రికెట్‌లో భాగంగా హైదరాబాద్‌లో నిన్న రాత్రి జరిగిన మ్యాచ్‌లో సన్‌రైజర్స్ హైదరాబాద్, రాజస్థాన్ రాయల్స్ జట్టుపై 57 పరుగుల తేడాతో విజయం సాధించింది.

**PM-UP UK VISIT**:

ప్రధానమంత్రి నరేంద్రమోదీ ఈరోజు ఉత్తరాఖండ్, ఉత్తరప్రదేశ్ రాష్ట్రాల్లో పర్యటించనున్నారు. ఈ పర్యటనలో భాగంగా ప్రధానమంత్రి డెహ్రాడూన్‌లో ఢిల్లీ-డెహ్రాడూన్ ఎకనామిక్ కారిడార్‌ను ప్రారంభిస్తారు. అనంతరం, ఈ కారిడార్‌లోని ఎలివేటెడ్ విభాగంలో నిర్మించిన వన్యప్రాణి కారిడార్‌ను ప్రధానమంత్రి సమీక్షిస్తారు. ఈ సమీక్ష తర్వాత, ఉత్తరాఖండ్‌లోని డెహ్రాడూన్ సమీపంలో ఉన్న జై మా దాత్ కాలీ ఆలయాన్ని సందర్శించి, అక్కడ ప్రత్యేక పూజలు

నిర్వహిస్తారు. సుమారు 12 వేల కోట్ల రూపాయలకు పైగా వ్యయంతో, 213 కిలో మీటర్ల పొడవైన ఈ ఆరు వరుసల ఢిల్లీ-డెహ్రాడూన్ ఎకనామిక్ కారిడార్‌ను అభివృద్ధి చేశారు. ఈ కారిడార్ అందుబాటులోకి రావడంతో ప్రస్తుతం ఢిల్లీ, డెహ్రాడూన్ మధ్య ఉన్న ఆరు గంటల ప్రయాణ సమయం కేవలం రెండున్నర గంటలకు తగ్గుతుంది. వేగవంతమైన, అంతరాయం లేని ప్రయాణం కోసం ఈ ప్రాజెక్టులో భాగంగా 10 ఇంటర్‌ఛేంజ్‌లు, మూడు రైల్వే ఓవర్ బ్రిడ్జిలు, నాలుగు ప్రధాన వంతెనలు 12 చోట్ల ప్రయాణికుల సౌకర్యాలను ఏర్పాటు చేశారు. వన్యప్రాణులు స్వేచ్ఛగా కదలాడే విధంగా ఆసియాలోనే అతి పొడవైన 12 కిలో మీటర్ల ఎలివేటెడ్ వన్యప్రాణి కారిడార్‌ను నిర్మించారు. వీటితో పాటు ఎనిమిది యానిమల్ పాస్‌లు, రెండు ఏనుగుల అండర్‌పాస్‌లు, దాత్ కాళీ ఆలయం వద్ద పొడవైన సొరంగ మార్గాన్ని కూడా ఏర్పాటు చేశారు. ఈ ఎకనామిక్ కారిడార్ ప్రధాన పర్యాటక ఆర్థిక కేంద్రాల మధ్య అనుసంధానాన్ని పెంచడం ద్వారా ప్రాంతీయ ఆర్థిక వృద్ధిని బలోపేతం చేయడమే కాకుండా, వాణిజ్యం, అభివృద్ధికి కొత్త మార్గాలను సుగమం చేయడంలో కీలక పాత్ర పోషిస్తుంది.

**NSD**

**PM-NARI SHAKTI SAMMELAN:**

భారత నారీశక్తి తమ కష్టార్జితం, ధైర్యం, ఆత్మవిశ్వాసంతో కొత్త శిఖరాలను అధిరోహించిందని ప్రధానమంత్రి నరేంద్రమోదీ కొనియాడారు. అవకాశాలను విస్తరించడం ద్వారా మహిళా సాధికారత కోసం ప్రతి ఒక్కరూ ఏకం కావాలని మోదీ పిలుపునిచ్చారు. నిన్న న్యూఢిల్లీలో జరిగిన 'నారీ శక్తి వందన్ సమ్మేళనం'లో ప్రసంగించిన మోదీ, ఇది 21వ శతాబ్దపు అతిపెద్ద నిర్ణయాలలో ఒకటని, ఈ నిర్ణయం మహిళా సాధికారతకు అంకితమని పేర్కొన్నారు.

**బైట్ ... నరేంద్రమోదీ**

NSD

## DR B R AMBEDKAR

భారత రాజ్యాంగ ర్మాత డాక్టర్ బి.ఆర్.అంబేద్కర్ 136వ జయంతి సందర్భంగా ఈరోజు దేశం ఆయనకు నివాళులర్పిస్తోంది. ఈ సందర్భంగా దేశ వ్యాప్తంగా పలు కార్యక్రమాలు

నిర్వహిస్తున్నారు. న్యూఢిల్లీలోని పార్లమెంట్ హౌస్ కాంప్లెక్స్ లో డాక్టర్ బి.ఆర్.అంబేద్కర్ కు ప్రముఖులు నివాళులర్పిస్తారు. 1891 లో మధ్యప్రదేశ్‌లో ఏప్రిల్ 14న జన్మించిన డాక్టర్ బి.ఆర్.అంబేద్కర్, సామాజిక వివక్షకు వ్యతిరేకంగా పోరాటానికి తన జీవితాన్ని అంకితం చేశారు. మహిళలు, కార్మికులు, అణగారిన వర్గాలకు సమాన హక్కులు కల్పించడానికి అవిశ్రాంతంగా కృషి చేశారు. అంబేద్కర్ దార్శనికత భారత రాజ్యాంగంలో ప్రతిబింబించి.. ఒక న్యాయమైన, సమ్మిళిత సమాజానికి పునాది వేసింది. ఆర్థిక విధానం, మౌలిక సదుపాయాల నుండి రాజ్యాంగ చట్టం వరకు డాక్టర్ అంబేద్కర్ చేసిన బహుముఖ సేవలు, న్యాయమైన, సమానత్వంతో కూడిన భారతదేశాన్ని నిర్మించేందుకు దోహద పడింది. 1990 సంవత్సరంలో డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ కు మరణానంతరం భారతరత్న పురస్కారం ప్రదానం చేశారు.

NSD

**AMBEDKAR**

డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ జయంతి సందర్భంగా రాష్ట్రపతి ద్రౌపది ముర్ము దేశ ప్రజలకు శుభాకాంక్షలు తెలిపారు. డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ ఒక న్యాయకోవిదుడని, గొప్ప ఆర్థికవేత్త, న్యాయశాస్త్ర పండితుడని ముర్ము తమ సందేశంలో పేర్కొన్నారు. సమానత్వ సామాజిక వ్యవస్థకు అంబేద్కర్ బలమైన పునాది వేశారని రాష్ట్రపతి అన్నారు. సమాజంలోని అణగారిన,బలహీన వర్గాల అభ్యున్నతికి అంబేద్కర్ తన జీవితాన్ని అంకితం చేశారని, ప్రజా సంక్షేమానికి అపూర్వమైన కృషి చేశారని తెలిపారు.

**NSD**

**FUEL AND LPG - TELANGANA**

తెలంగాణ రాష్ట్రంలో పెట్రోల్, డీజిల్, ఎల్‌పీజీ నిల్వలు ప్రస్తుత డిమాండ్‌కు సరిపడా ఉన్నాయని ఆయిల్ మార్కెటింగ్ కంపెనీలు తెలిపాయి. గృహ అవసరాలకు వాడే ఎల్‌పీజీ పంపిణీకి అత్యధిక ప్రాధాన్యత ఇస్తూ, సిలిండర్ల సరఫరాలో ఎటువంటి అంతరాయం లేకుండా సకాలంలో డెలివరీ అయ్యేలా చర్యలు తీసుకుంటున్నామని పేర్కొన్నాయి. ప్రస్తుతం రాష్ట్రంలో రోజుకు సగటున 2.18 లక్షల సిలిండర్లు పంపిణీ అవుతున్నాయని, పెట్రోల్, డీజిల్ డిమాండ్ కూడా సాధారణ

స్థితికి చేరుకుందని ఆయిల్ కంపెనీలు తెలిపాయి. సరఫరా పరిస్థితిని చమురు కంపెనీలు నిరంతరం పర్యవేక్షిస్తూ, రవాణా, పంపిణీ ప్రక్రియను వేగవంతం చేస్తున్నాయని, ప్రభుత్వంతో సమన్వయం చేసుకుంటూ సమస్యలను పరిష్కరిస్తూ రాష్ట్ర వ్యాప్తంగా ఇంధన సరఫరా సజావుగా సాగేలా చూస్తున్నాయని ఓఎంసీ కో-ఆర్డినేటర్ అంచనా వేస్తోంది. వలస కార్మికులు, విద్యార్థుల కోసం, కేవలం గుర్తింపు కార్డు, స్వయం ధృవీకరణ పత్రం సమర్పించి 5 కిలోల 'ఫ్రీ ట్రేడ్ ఎల్‌పీజీ' సిలిండర్లు తీసుకొవచ్చని అధికారులు వెల్లడించారు.

MVS

**US -NAVAL BLOCKADE OF IRANIAN PORTS**

అమెరికా, ఇరాన్ దేశాల మధ్య పాకిస్థాన్‌లో జరిగిన శాంతి చర్చలు విఫలం అవడంతో పశ్చిమాసియాలో ఉద్రిక్తతలు పెరిగాయి. దీనికి ప్రతీగా అమెరికా నౌకాదళం ఇరాన్ నౌకాశ్రయాలపై పూర్తిస్థాయి సముద్ర దిగ్బంధాన్ని నిన్న సాయంత్రం నుంచి అమలు చేసింది. పర్షియన్ గల్ఫ్, ఒమన్ గల్ఫ్ లోని ఇరాన్ తీర ప్రాంతాలకు వచ్చే లేదా అక్కడి నుండి వెళ్లే నౌకలపై ఈ ఆంక్షలు వర్తిస్తాయని అమెరికా కమాండ్ స్పష్టం చేసింది. అయితే, ఇరాన్ కాకుండా ఇతర దేశాలకు వెళ్లే నౌకలు హోర్ముజ్ జలసంధి గుండా ప్రయాణించవచ్చని, కానీ మిలిటరీ తనిఖీలు, కమ్యూనికేషన్ తనిఖీలు ఎక్కువగా ఉంటాయని అధికారులు తెలిపారు.

**NSD**

**SUMMER CROPS**

దేశంలో వేసవి పంటల సాగు విస్తీర్ణం 64 లక్షల హెక్టార్లకు పైగా నమోదయిందని కేంద్ర వ్యవసాయ మంత్రిత్వ శాఖ వెల్లడించింది. గత ఏడాదితో పోలిస్తే వేసవి పంటల సాగులో 0.77 లక్షల హెక్టార్ల మేర గణనీయమైన వృద్ధి నమోదైందని మంత్రిత్వ శాఖ పేర్కొంది. 30 హెక్టార్లకు పైగా విస్తీర్ణంలో వరి సాగు చేయగా, 11 లక్షల హెక్టార్లకు పైగా విస్తీర్ణంలో పప్పు ధాన్యాలను సాగు చేశారని తెలిపింది. 13 లక్షల హెక్టార్ల విస్తీర్ణంలో శ్రీ అన్న ధాన్యాలను సాగు చేసినట్లు తెలిపింది ఇదిలా ఉండగా.. నూనె గింజల సాగు విస్తీర్ణం 8 లక్షల హెక్టార్లలకు పైగా నమోదైందని మంత్రిత్వ శాఖ తెలియజేసింది.

**NSD**

**BHARAT FRANCE CONSULTATION**

భారత్-ఫ్రాన్స్ విదేశాంగ కార్యాలయాల సంప్రదింపుల సమావేశానికి విదేశాంగ కార్యదర్శి విక్రమ్ మిశ్రీ, ఫ్రాన్స్ యూరప్ విదేశాంగ మంత్రిత్వ శాఖ సెక్రటరీ-జనరల్ మార్టిన్ బ్రియెన్స్ సహ-అధ్యక్షత వహించారు. ఈ సమావేశంలో ఇరుపక్షాలు ద్వైపాక్షిక సంబంధాలలోని వివిధ అంశాలలో సాధించిన పురోగతిని, ముఖ్యంగా ఇది దేశాల మధ్య సంబంధాలను ప్రత్యేక ప్రపంచ వ్యూహాత్మక భాగస్వామ్యంగా ఉన్నతీకరించిన అంశంపై సమీక్షించుకున్నాయని విదేశాంగ మంత్రిత్వ శాఖ ఒక ప్రకటనలో తెలిపింది. భారత్-ఈయూ స్వేచ్ఛా వాణిజ్య ఒప్పందంపై చర్చలు ముగిసిన నేపథ్యంలో, ఆర్థిక భద్రతపై సహకారం, ద్వైపాక్షిక వాణిజ్యాన్ని రెట్టింపు చేసే లక్ష్యం వంటి కీలక అంశాలపై కూడా ఇరుపక్షాలు సమీక్షించాయని మంత్రిత్వ శాఖ ఆ ప్రకటనలో పేర్కొంది.

**NSD**

**DRDO**

రక్షణ పరిశోధన అభివృద్ధి సంస్థ **DRDO** రేపటి నుండి నెల 18వ తేదీ వరకు బీహార్ లోని మోతీహరిలో గల మహాత్మాగాంధీ ప్రేక్షా గృహంలో భారీ ప్రదర్శనను ఏర్పాటు చేయనుంది. ఈ ప్రదర్శనలో అత్యాధునిక సాంకేతికతలు, అధునాతన వ్యవస్థలను ప్రదర్శిస్తుంది. ఆకాష్ ఉపరితలం నుండి గగన తలానికి ప్రయోగించే క్షిపణి బ్రహ్మోస్ క్షిపణి, పృధ్వి క్షిపణి, కావేరి ఇంజన్ రాపిడ్ ప్రోటో టైప్ మోడల్ బాలిస్టిక్ హెల్మెట్ వంటి రక్షణ ఉత్పత్తులను డిఆర్డిఓ ప్రదర్శిస్తుందని రక్షణ మంత్రిత్వ శాఖ తెలిపింది. ఈ ప్రదర్శన ప్రజలకు ముఖ్యంగా యువతకు **DRDO** ఉపయోగించే అధునాతన సాంకేతికతలను వీక్షించే అవకాశాన్ని కల్పిస్తుందని మంత్రిత్వ శాఖ తెలిపింది.

**NSD**

**IPL**

ఐపీఎల్ క్రికెట్‌లో భాగంగా హైదరాబాద్‌లోని రాజీవ్ గాంధీ అంతర్జాతీయ స్టేడియంలో నిన్న రాత్రి జరిగిన మ్యాచ్‌లో సన్‌రైజర్స్ హైదరాబాద్, రాజస్థాన్ రాయల్స్ జట్టుపై 57 పరుగుల తేడాతో

విజయం సాధించింది. కెప్టెన్ ఇషాన్ కిషన్ 91 పరుగులతో అద్భుత ఇన్నింగ్స్ తో పాటు బౌలర్లు ప్రఫుల్ హింజ్, సాకిబ్ హుస్సేన్‌లు తలో నాలుగు వికెట్లు పడగొట్టడంతో హైదరాబాద్ జట్టు ఈ విజయాన్ని అందుకుంది. తొలుత బ్యాటింగ్ చేసిన సన్‌రైజర్స్ హైదరాబాద్ నిర్ణీత 20 ఓవర్లలో 6 వికెట్ల నష్టానికి 216 పరుగులు చేసింది. అనంతరం 217 పరుగుల లక్ష్యంతో బరిలోకి దిగిన రాజస్థాన్ రాయల్స్ టాప్ ఆర్డర్ విఫలమవడంతో రాజస్థాన్ రాయల్స్ కేవలం 9 పరుగులకే 5 వికెట్లు కోల్పోయి కష్టాల్లో పడింది. కాగా, ఈరోజు చెన్నైలోని ఎంఏ చిదంబరం స్టేడియంలో చెన్నై సూపర్ కింగ్స్, కోల్‌కతా నైట్ రైడర్స్ జట్లు తలపడతాయి. ఈ మ్యాచ్ రాత్రి 7:30 గంటలకు ప్రారంభమవుతుంది.

**NSD**

**SJ MP-1 14/04/2026**

**PM-UP UK VISIT**

Prime Minister Narendra Modi will inaugurate the Delhi-Dehradun Economic Corridor in Dehradun, Uttarakhand today. The Prime Minister will also undertake a review of the Wildlife Corridor on the elevated section of the Delhi-Dehradun Economic Corridor. After the review, Mr. Modi will perform Darshan and Pooja at Jai Maa Daat Kali Temple near Dehradun.

The 213 kilometer long six-lane access-controlled Delhi-Dehradun Economic Corridor has been developed at a cost of over 12 thousand crore rupees. The corridor will reduce travel time between Delhi and Dehradun from over six hours at present to around two and a half hours. Implementation of the project also includes the construction of 10 interchanges, three Railway Over Bridges, four major bridges and 12 wayside amenities to enable seamless high-speed connectivity. The corridor is equipped with an Advanced Traffic Management System to provide a safer and more efficient travel experience for commuters.

Keeping in view the ecological sensitivity, rich biodiversity and wildlife in the region, the corridor has been designed with several features aimed at significantly reducing man-animal conflict. To ensure the free movement of wild animals, the project incorporates several dedicated wildlife protection features. These include a 12 kilometers long wildlife elevated corridor, which is one of the longest in Asia. The corridor also includes eight animal passes,

two elephant underpasses of 200 metres each, and a 370 metre long tunnel near the Daat Kali temple. The Economic Corridor will play a pivotal role in strengthening regional economic growth by enhancing connectivity between major tourism and economic centres as well as opening new avenues for trade and development across the region.

**<><><>SAKLEN/ISHANI/0430/hrs**

**SJ MP-I 14-04-2026**

**AMBEDKAR JAYANTI- WITH VC**

The nation pays homage to the Chief Architect of Indian Constitution Dr B R Ambedkar on his 136th birth anniversary today. Several functions have been organised throughout the country to mark the occasion. In New Delhi, a function has been organised at Parliament House Complex this morning to pay tributes to Dr B R Ambedkar. More from our correspondent

**(V/C- SAKLEN)**

Born on 14th April 1891 in Madhya Pradesh, Dr. B.R. Ambedkar dedicated his life to the fight against social discrimination and worked tirelessly to secure equal rights for women, laborers, and marginalized communities. His vision laid the foundation for a just and inclusive society, as reflected in the Constitution of India, which he was instrumental in drafting. Dr Ambedkar's multifaceted contributions from economic policy and infrastructure to constitutional law cemented his legacy as a nation-builder, committed to fostering a just and equitable India. Dr. B R Ambedkar was posthumously honoured with Bharat Ratna in the year 1990. This day holds great significance in honouring his remarkable contributions, particularly in the fields of social justice, equality, and the drafting of the Indian Constitution. With Anand Kumar, Saklen Akhtar, Akashvani News, Delhi

**<><>ANAND/0432/HRS**

**BS EP-1 13/04/2026**

**PREZ- AMBEDKAR**

President Droupadi Murmu has extended her greetings to the citizens on the eve of the birth anniversary of Dr BR Ambedkar. In her message, the President paid tribute to Dr Ambedkar, pointing that he was a jurist,

economist, profound thinker, legal scholar and a strong advocate of an egalitarian social system. The President added that he dedicated his life to the upliftment of the deprived and vulnerable sections of society and made historic contributions in their favour. President Murmu also said that Dr Ambedkar not only showed the path to eliminate inequalities but also played a leading role in strengthening country's democratic values and constitutional rights. The President said that Dr Ambedkar prioritized women's education and their rights. President Murmu added that his multifaceted contributions will continue to inspire future generations to play an active role in the service and development of the country.

On this occasion, the President urged everyone to take pledge to imbibe the ideals of Babasaheb Ambedkar in their lives and contribute towards building a just, inclusive and progressive nation.

**<><>SAKLEN/1943 HRS**

**SJ :: JAIRAJ MP-I 14.04.2026**

**DRDO- BIHAR EXHIBITION**

Defence Research Development Organisation (DRDO) will display its cutting edge technologies, and advanced systems during a mega exhibition at Mahatma Gandhi Prekshagrih in Motihari, Bihar from 15th to 18th of this month. Ministry of Defence said that DRDO will demonstrate a wide range of models and products featuring advanced defence systems including Akash Surface-to Air Missile, BrahMos Missile, Prithvi Missile, Rapid prototype Model of Kaveri Engine, Ballistic Helmet, and many more defence products. The Ministry added that the exhibition aims to inspire the people, especially the youth, and provide them with an opportunity to get a closer look at DRDO technologies.

**<>CB/SAKLEN/ISHANI/ARZOO/0525 HRS**

**SJ :: JAIRAJ MP-I 14.04.2026**

**STARTUP INDIA- FUND**

The government has notified the Startup India Fund of Funds 2.0 with a corpus of ten thousand crore rupees to boost capital flow into the country's startup ecosystem. The Ministry of Commerce and Industry said that investments under scheme will focus on Alternative Investment Funds supporting priority segments including deep tech startups and early growth stage. It added that the operational guidelines and the composition of the Venture Capital Investment Committee will be issued by the Department for

Promotion of Industry and Internal Trade. The Ministry informed that Small Industries Development Bank of India (SIDBI) will commence operationalization of the scheme as the Implementation Agency with effect from the date of notification. The Scheme is expected to play a critical role in advancing country's innovation-led growth agenda and will contribute to strengthening its economic resilience, boosting manufacturing capabilities, generating high-quality jobs, and positioning India as a global innovation hub.

**<>CB/PRIYA/ARZOO/ISHANI/0527 HRS**

**SJ :: JAIRAJ MP-I 14.04.2026**

**US -NAVAL BLOCKADE OF IRANIAN PORTS**

The United States Navy has begun enforcing a full maritime blockade of Iranian ports, escalating tensions in West Asia after weekend peace talks in Pakistan collapsed without agreement. The operation took effect at 7:30 last evening, with U.S. Central Command stating that the restrictions apply to vessels entering or leaving Iranian coastal areas in the Persian Gulf and the Gulf of Oman. Officials said ships bound for non-Iranian destinations can still transit through the Strait of Hormuz, though they may encounter increased military presence and communications checks. The U.S. military warned that any vessel entering or departing Iranian ports without authorization could face interception, diversion, or capture. Neutral vessels currently docked at Iranian ports have also been granted a limited grace period to leave.Iran responded with sharp warnings, saying it would not tolerate interference in its waters and threatening to disrupt other key regional ports and shipping choke-points, if the blockade continues. Tehran has reportedly mobilized naval forces along its southern coastline, raising concerns about possible maritime confrontations in the coming hours.

**[V/C -VINOD KUMAR]**

***The move is being seen as a major escalation and a shift toward economic pressure rather than direct military confrontation. The Strait of Hormuz handles roughly one fifth of global crude oil shipments, making any disruption significant for global energy markets. By restricting Iran's oil exports, Washington appears to be attempting to push Tehran back to negotiations while limiting the risk of full scale conflict.***

***However, even limited naval enforcement carries risks. Any confrontation at sea could quickly escalate, potentially drawing in***

***other major powers whose energy shipments depend on the route. There are also concerns about retaliatory action by Iran through regional allies or disruption of other shipping lanes. Oil prices have already reacted to the developments, and global markets are closely watching the situation as the blockade enters its initial hours.***

<><><>**CB/Vinod Kumar/Dubai/MAIL/0442 HRS**

**SAKLEN/0435/HRS**

**SJ MP-I 14-04-2026**

**SUMMER CROPS- APRIL DATA**

Ministry of Agriculture and Farmers Welfare has said that progress of area coverage under summer crops has recorded more than 64 lakh hectare area. The Ministry said that summer crops have witnessed a significant growth of 0.77 lakh hectare area compared to corresponding period of last year. It added that the rice was sown over 30 lakh hectare area, while pulses were cultivated in more than 11 lakh hectare area. According to the Ministry, over 13 lakh hectare areas was covered under the cultivation of Shri Anna and Coarse Cereals, which is around one lakh hectare more than the corresponding period of last year. Meanwhile, the area cultivated with oilseeds was recorded with are coverage of more than 8 lakh hectares.

**<><>ANAND/ARZOO/0436/ HRS**

**SJ MP-I 14.04.2026**

**INDIA-FRANCE CONSULTATION**

India France Foreign Office Consultations held in Paris yesterday, which was co-chaired by Foreign Secretary Vikram Misri and Secretary-General of the French Ministry for Europe and Foreign Affairs, Mr Martin Briens. External Affairs Ministry in a statement said that during the meeting both sides undertook a comprehensive review of the progress made in various facets of the bilateral relationship, especially in context of the elevation of ties to Special Global Strategic Partnership. It said that the two sides also reviewed key deliverables including the India-France Year of Innovation, cooperation on economic security, and the goal of doubling bilateral trade, especially in

light of the conclusion of negotiations of the India-EU Free Trade Agreement.

The discussions between them also covered strategic areas of bilateral cooperation including defence, civil nuclear energy, space, cyber and digital, AI, institutional dialogue mechanisms, and initiatives fostering people-to-people exchanges and cultural ties. The Ministry added that the two sides also exchanged views on global issues such as cooperation in environment, climate change and health. Cooperation in the Indo-Pacific, trilateral dialogues, joint development projects in third countries, as well as developments in West Asia and Ukraine were also discussed during the meeting.

During the visit to Paris, Foreign Secretary also called on Minister for Europe and Foreign Affairs of France Jean-Noël Barrot, and also met Diplomatic Advisor to the President of France Emmanuel Bonne.

**SAKLEN/ANAND/0434/HRS**